



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 280 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 28 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## జన్మతః పౌరసత్వం వివాదం: ట్రంప్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- ట్రంప్ పౌరసత్వ ఆంక్షలపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట
- దిగువ కోర్టులు విధించిన దేశవ్యాప్త స్టేలను తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- కింది కోర్టులు తమ అధికార పరిధిని దాటి వ్యవహరించాయని 6-3 మెజారిటీతో తీర్పు
- ట్రంప్ విధానం రాజ్యాంగబద్ధతపై ఎలాంటి నిర్ణయం తీసుకోని కోర్టు



## ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు.. గగనతలం మూసివేతను పొడిగించిన ఇరాన్

- ఇరాన్ గగనతలం పునఃప్రారంభం మరోసారి వాయిదా
- శనివారం మధ్యాహ్నం వరకు విమానాల రాకపోకలు నిలిపివేత
- ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- ఇజ్రాయెల్‌తో 12 రోజుల ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం




## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

- పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నది
- ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక






# గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

### గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

- ఏ ఇజమూ కాదు టూరిజమే కీలకం
- పర్యాటక రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు
- పర్యాటక శాఖ సలహాదారుగా యోగాగురూ బాబా రామ్ దేవ్
- జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సీఎం సమక్షంలో రూ.10,329 కోట్ల విలువైన 82 ఒప్పందాలు కుదుర్చుకున్న ఏపీటీడీసీ

అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్:

గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) టూరిజం కాన్‌క్లేవ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. - మిగతా2లో







## గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

- ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో
- వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంది

విశ్వం వాయిస్ న్యూస్ అనంతపురం

అబద్ధాలను ప్రచారం చేయడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం - మిగతా3లో



## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయింది


## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

- గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపింది
- వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం
- విద్యుత్ చార్జీలపై మంత్రి గొట్టిపాటి క్లారిటీ



విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్నం

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని - మిగతా3లో



## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

### బాల సంరక్షణ యోజన కింద

## రూ.10 లక్షల ఆర్థిక సాయం

- మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేత
- ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి.
- సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడి

విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి

కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు - మిగతా3లో



# గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

అన్ని ఇజంల కంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.."ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయం కంటే ఎక్కువ మందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. శ్రీశైలంతో పాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

### రియల్ టైమ్‌లో అనుమతులు-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు

పస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పర్యాటక విధానం అమలవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. అనుమతుల విషయంలో ఒక్క గంట కూడా వృధా కాకుండా అనుమతులు ఇస్తామని వెల్లడించారు. "రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సీడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. పర్యాటక రంగంలో ఏపీ నెంబర్-1 కావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి టూరిజం మోడల్‌గా ఏపీ మారాలి. అనుమతులు రియల్ టైమ్‌లోనే లభించేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. ఏపీలో ఎలాంటి అవినీతి లేదు. పారదర్శకత, జవాబుదారీతనం ఉంది. ప్రస్తుతం ఏపీలో 3 వేల హొటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో వీటిని 15 వేలకు పెరిగేలా చేస్తాం. ఈ రంగంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తాం. ఏపీలో 21 టెంపుల్ సర్క్యూట్లు, 2 బుద్ధిస్ట్ సర్క్యూట్లు, 25 థీమాటిక్ సర్క్యూట్లు ఉన్నాయి. బ్రిటీష్ వారు రవాణా కోసం తవ్వించిన బకింగ్ హామ్ కాలువ లాంటి వాటిని కూడా పర్యాటకానికి వినియోగిస్తాం. శ్రీశైలం నుంచి బెంగుళూరు. హైదరాబాద్, చెన్నైలకు కూడా హెలీ టూరిజం ప్రారంభిస్తాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా సంపద సృష్టిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఆ తర్వాతే సంక్షేమం, అభివృద్ధి చేయగలమని ముఖ్యమంత్రి అన్నారు.

### ఐటీ లాగే పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నాం




మూడు దశాబ్దాల క్రితం ఐటీని ప్రోత్సహించినట్టే ఇప్పుడు పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ సమయంలో ఎవరూ హర్షించక పోయినా ఇప్పుడు ఆ ఫలాలను అందిపుచ్చుకుంటున్నారని సీఎం అన్నారు. "పాతికేళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ ప్రోఫెషనల్ ఉండాలని పిలుపునిచ్చా. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణులు మన తెలుగువాళ్లే ఉన్నారు. వన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదం ఇప్పుడు ఇస్తున్నాం. త్వరలోనే ఈ లక్ష్యం కూడా నెరవేరుతుంది. ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. దీంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత కూడా విస్తృతంగా అమలు చేయబోతున్నాం. వేర్వేరు మార్గాల ద్వారా వచ్చే డేటాను వీటితో విశ్లేషించి పాలనలో మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రభుత్వం అందించే 703 పౌరసేవల్లో ప్రస్తుతం 500కు పైగా సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 తర్వాత అన్ని పౌర సేవలూ వాట్సాప్ ద్వారానే అందుతాయి. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అనుమతులూ వాట్సాప్ ద్వారానే అందుకోవచ్చు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యం కల్పించాలని నిర్ణయించాం. విశాఖ, అమరావతి, రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురంలో ఆర్టీఐహెచ్ లు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ లో నా విజన్‌ను విశ్వసించి పెట్టుబడులు పెట్టిన వారు సంపదను ఆర్జించారు. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇప్పుడే పెట్టుబడులు పెట్టండి. ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. జీరో పావర్టీ లక్ష్యంగా పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని .. సంపన్నులు, పేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేలా కార్యాచరణ చేపట్టినట్టు తెలిపారు.

### పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్

యోగాలో ప్రజల్ని ప్రభావితం చేసినట్టే ఏపీ పర్యాటకాన్ని కూడా బ్రాండింగ్ చేయాలని ప్రముఖ యోగా గురు బాబా రామ్ దేవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. పర్యాటకం వెల్‌నెస్ కేంద్రాలకు బాబా రామ్‌దేవ్ సలహాదారుగా సేవలు అందించాలని అన్నారు. పతంజలి సంస్థను అగ్రస్థానానికి చేర్చినట్టే ఏపీ పర్యాటక రంగాన్ని మార్కెటింగ్ చేయాలని సూచించారు. "బాబా రామ్ దేవ్ ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు తేవటంలో కృషి చేయాలి. ప్రధాని మోదీ కోరిన మేరకు విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహించి.. గిన్నీస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. అంతకుముందు నెల రోజుల పాటు రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు చేపట్టాం. 3 లక్షల మందికి పైగా ఒకే చోట యోగా చేయించి రికార్డు సృష్టించాం. ఏపీలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటైతే, యోగా, ఆయుర్వేద, నేచురోపతి అందుబాటులో ఉంటుంది. మదనపల్లిలో ఏర్పాటు చేసే వెల్‌నెస్ సెంటర్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి, మౌలికసదుపాయాలు కల్పించి ఎక్కువ మంది పర్యాటకులు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం ఏపీ ప్రకృతి వ్యవసాయంలో మొదటిస్థానంలో ఉంది. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్ కోసం కూడా వెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### చంద్రబాబు దార్శనిక నేత సీఎంను కొనియాడిన బాబా రామ్‌దేవ్

దేశంలో చంద్రబాబు కంటే దార్శనికత కలిగిన నేత.. ప్రజాహితం కోరే నాయకుడు ఎవరూ లేరని ప్రముఖ యోగాగురు బాబా రామ్ దేవ్ వ్యాఖ్యానించారు. క్రియేటివిటీ, ప్రొడక్టివిటీ, ప్రొఫషనలిజం, ఎఫీషియన్సీ లాంటి అంశాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని కొనియాడారు. చంద్రబాబు తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం అంటూ బాబా రామ్ దేవ్ ప్రశంసించారు. ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేసినంత విజన్ మరెవరూ చేయటం లేదన్నారు. అందరికంటే వేగంగా, ముందుగానే ఆలోచిస్తూ చంద్రబాబు తన బయోలాజికల్ వయస్సును రివర్స్ చేశారని అన్నారు. పారిస్ , స్విట్జర్లాండ్, టర్కీ లాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్న ప్రజలు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రామ్ దేవ్ అన్నారు. పతంజలి సంస్థ హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ ప్రమాణాలతో వెల్ నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. అలాగే దిండి లాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్ బోట్ లాంటి ప్రాజెక్టు చేపట్టేందుకు ఆసక్తి కనపరుస్తోందన్నారు. భారతీయ సంప్రదాయ వివాహాలు అక్కడ జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు చేపడతామని అన్నారు. ప్రభుత్వం అనుమతిస్తే ఏపీ పర్యాటకానికి తాను ప్రచారం చేస్తానని వెల్లడించారు. కార్యక్రమం అనంతరం హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగా జలాన్ని సీఎం చంద్రబాబుకు బాబారామ్ దేవ్ అందజేశారు. జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో భాగంగా వివిధ పర్యాటక ప్రాజెక్టుల ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగాయి. 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ.10,329 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థతో ఆయా సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. అనంతరం టూరిజం బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల కేలండర్‌ను బాబా రామ్ దేవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు హొటల్ గదులుగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.

# గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించిన అనంతరం.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మోసాలను గుర్తుచేసేందుకే ఈ కార్యక్రమం. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు... ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో, సూపర్ సిక్స్ హామీలు ఎలా అమలు చేయాలో చెవిలో చెప్పాలంటున్నారు!. హామీలను తేలికగా ఇచ్చినట్లే.. అంతే తేలికగా కొట్టిపారేస్తుంటారాయన. అందుకే ఏడాది కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు సర్కార్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలందరినీ జైల్లో పెట్టాలన్నది చంద్రబాబు కోరిక. వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసి.. బాధితులపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా.. చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అన్ని ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదు చేశాం. .. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన మంచి చాలా ఉండేది. చంద్రబాబు దుర్మార్గాలను చెబుతూ పోతే వారం రోజులు పడుతుంది. చంద్రబాబు మోసాలు, దుర్మార్గాలను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించొచ్చు. అబద్ధాలను ప్రచారంలో చంద్రబాబును మించినవారు లేరు. రాష్ట్రంలో మట్టి, ఇసుకను ఎల్లో మాఫియా మింగేస్తోంది. కూటమి నేతలు ఇళ్లకు వస్తే నిలదీయడానికి.. చంద్రబాబు మెడలు వంచడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మన దేశంలో రీకాల్ సిస్టం లేదు.. లేకపోతే చంద్రబాబు సర్కార్‌కు పదవీ గండం ఉండేది.

.. హామీలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం. గడికోట శ్రీకాంత్ రెడ్డి పై ఎస్సోజీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం దారుణం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం చేసేందుకు, ఆయన్ని లేకుండా చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోంది. ఆయనకు ఉన్న భద్రతను తొలగించింది. పేరుకే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత.. ఆచరణలో అమలు చేయడం లేదు.

.. సింగయ్య మృతి కేసులో జగన్‌పై కేసు నమోదు.. దుర్మార్గానికి పరాకాష్ట. ఎన్ని బెదిరింపులు వచ్చినా సత్తెనపల్లి లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసేందుకు జనం పోటెత్తారు. వైఎస్ జగన్‌ను ఎంత అణచి వేయాలని చూస్తే... అంత ఎదుగుతారు. మంచి పనులు చేస్తే జనం ఆదరిస్తారన్న విషయాన్ని చంద్రబాబు గ్రహించాలి. వైఎస్ జగన్‌కు మద్దతుగా లక్షల మంది ఉన్నారు. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు చేయాలో బాబు చెవిలో చెప్పాలట..!

.. హామీలను త్రికరణ శుద్ధి తో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట తప్పారు. అందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఇంటింటికీ వచ్చే మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలి. చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళ్లండి" అని సజ్జల పార్టీ శ్రేణులను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.

ఇంకా రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్ట్ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రబాబు మోసాలను వివరించారు.

"టీడీపీ కూటమి గెలుపు పై ఇప్పటికీ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈవీఎంల అక్రమాల ద్వారా గెలిచారని ప్రజలు భావిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైంది. చంద్రబాబు అక్రమ కేసులకు వైఎస్సార్ సీపీ నేతలు భయపడరు. నారా లోకేష్ రెడ్ బుక్‌ను ఎడమ కాలితో తన్ని ఎదిరిస్తాం. ప్రజలకు అండగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ ఉంటారు"

ప్రజా సమస్యలపై పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడరు?. దళిత, గిరిజన బాలికల పై అఘాయిత్యాలు జరిగితే పవన్‌కు పట్టదా?.

చంద్రబాబు మోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు. చంద్రబాబుకు తెలిసిన ఏకైక విద్య వెన్నుపోటు. అప్పుడు ఎన్టీఆర్ కు... ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే. నవరత్నాలను పకడ్బందీగా అమలు చేసి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ పోరాట ఫలితంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం. టీడీపీ కూటమి పై రోజు రోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. టీడీపీ ఓటమి ఖాయం అని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ ప్రతి రోజూ జగన్ జపం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కటం లేదు. రైతులను గాలికొదిలేసి... మద్యం వ్యాపారులకు మాత్రమే చంద్రబాబు గిట్టుబాటు ధరలు కల్పించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ అమరావతి లో ఖర్చు చేస్తున్నారు. మిగిలిన జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది.

## లడ్డులో కెమికల్ తో కూడిన ఆయిల్ తేల్చి చెప్పిన దర్యాప్తు బృందం

**తిరుమల :** టీటీడీ లడ్డూ వివాదం ఒక కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఇది పెను వివాదానికి దారి తీసింది. దీంతో సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్ది నెలలుగా ఈ బృందం తిరుమల కేంద్రంగా విచారణ చేపట్టింది. లడ్డు వివాదానికి సంబంధించి విచారణ ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం జరిగింది. అయితే శ్రీవారి లడ్డు తయారీకే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో సైతం ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు నివేదించడం విశేషం. కొద్ది రోజులుగా సిబిఐ అధికారి నేతృత్వంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల విచారణ నివేదికను హైకోర్టుకు అందించింది ఈ బృందం. తిరుమల తో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ, కనకదుర్గ, ద్వారకాతిరుమల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాల్లో ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలినట్లు సిబిఐ అడ్వకేట్ హైకోర్టుకు నివేదించారు. అయితే ఇది కల్తీ నెయ్యి అనడం కంటే ఆవు నెయ్యి పేరుతో పామాయిల్ లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిల కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని కోర్టుకు నివేదించారు. దీంతో జంతువు అనే పదం రాకుండా.. పామాయిల్ అని నివేదించడం ఈ కేసులో కీలక పరిణామంగా భావిస్తున్నారు. భక్తుల ఆందోళన తిరుమలలోతయారీకి వినియోగించే నెయ్యిలో జంతువు కలిసిందనే వార్త యావత్ ప్రపంచంలో ఉన్న శ్రీవారి భక్తులను కలచివేసింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం తిరుమలలో జంతువు కలిపారని ఆరోపిస్తున్నారని.. నిష్పక్షపాత విచారణ జరగాలని టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి పిటిషన్ వేశారు.

## జన్మతః పౌరసత్వం వివాదం: ట్రంప్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

అమెరికాలో జన్మతః పౌరసత్వంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ఆంక్షల విషయంలో ఆయన ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో తాత్కాలిక విజయం లభించింది. ట్రంప్ విధానంపై దేశవ్యాప్తంగా స్టే విధిస్తూ దిగువ కోర్టులు జారీ చేసిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం పక్కన పెట్టింది. కింది కోర్టులు తమ అధికార పరిధిని అతిక్రమించి ఇలాంటి ఆదేశాలు జారీ చేశాయని స్పష్టం చేసింది. 6-3 మెజారిటీతో వెలువరించిన ఈ తీర్పులో, దిగువ కోర్టుల స్టేలను కేవలం వ్యాజ్యం వేసిన వారికి మాత్రమే పరిమితం చేయాలని, దేశవ్యాప్తంగా వర్తింపజేయడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, వలసదారుల తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు పౌరసత్వం నిరాకరించే ట్రంప్ విధానం రాజ్యాంగబద్ధమా కాదా అనే అసలు సమస్యపై మాత్రం కోర్టు ఎటువంటి నిర్ణయాన్నీ ప్రకటించలేదు. ఒకే జిల్లా జడ్జి దేశవ్యాప్తంగా ప్రభుత్వ విధానాలను నిలిపివేయలేరన్న ప్రభుత్వ వాదనతోనే కోర్టు ఏకీభవించింది. అమెరికా పౌరులు కాని లేదా చట్టబద్ధమైన శాశ్వత నివాసం లేని తల్లిదండ్రులకు అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం ఇవ్వడాన్ని నిరాకరిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. ఇది 14వ రాజ్యాంగ సవరణకు విరుద్ధమంటూ పలు రాష్ట్రాలు, వలసదారుల హక్కుల సంఘాలు కోర్టులను ఆశ్రయించాయి. దీంతో పలు ఫెడరల్ కోర్టులు ఈ విధానం అమలును దేశవ్యాప్తంగా నిలిపివేశాయి. ఈ స్టేలను సవాలు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అత్యవసర అప్పీల్ దాఖలు చేసింది. ఒకే జడ్జి జాతీయ విధానాన్ని పూర్తిగా అడ్డుకోవడం సరికాదని వాదించింది. తాజా తీర్పుతో వలసదారుల హక్కుల కోసం పోరాడుతున్న వారికి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

## ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు.. గగనతలం మూసివేతను పొడిగించిన ఇరాన్

ఇజ్రాయెల్?తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశ గగనతలాన్ని పూర్తిస్థాయిలో పునఃప్రారంభించే నిర్ణయాన్ని శనివారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. దేశంలోని ఉత్తర, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల గగనతలంపై ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరాన్ రోడ్లు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతినిధి మజిద్ అఖవాన్ తెలిపారు. ఇప్పటికే దేశ తూర్పు గగనతలాన్ని దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల కోసం తెరిచామని, మిగిలిన గగనతలాన్ని శనివారం వరకు మూసివేస్తున్నామని ఆయన వెల్లడించారు. దశలవారీగా విమాన గగనతలాన్ని ఘర్షణలకు ముందున్న స్థాయికి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జూన్ 13న ఇజ్రాయెల్ దళాలు టెహ్రాన్ సహా ఇతర ప్రాంతాలపై వైమానిక దాడులు జరపడంతో ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. ఇరు దేశాల మధ్య 12 రోజుల పాటు తీవ్ర వైమానిక ఘర్షణలు కొనసాగాయి. అనంతరం మంగళవారం ఇరు పక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. మరోవైపు, ఇరాన్‌పై జరిపిన 12 రోజుల సైనిక చర్యలో ఆ దేశ అణు కార్యక్రమానికి భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ప్రకటించాయి. అయితే ఈ యుద్ధంలో ఇజ్రాయెల్, అమెరికాపై తామే గెలిచామని ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమేనీ ప్రకటించుకోవడం గమనార్హం.

## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

-మొదటిపేజీ తరువాయి



చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

### విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలి: గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

-మొదటిపేజీ తరువాయి

సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.

## కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చన్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 28 జూన్ 2025

www.viswamvoice.com






## ఐడియల్ డిగ్రీ కాలేజీలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

**కాకినాడ విశ్వం వాయిస్ న్యూస్ :-** సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ యూత్ ఫోర్స్ మరియు ఈగల్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు డ్రగ్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈగిల్ విభాగం,సబ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్, డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే చట్టపరమైన పరిణామాలు గురించి విద్యార్థులకు వివరించారు.యువతకు నేరాల నుంచి దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా లేక అమ్మినా 14446 లేదా 1972 టోల్ ఫ్రీ నెంబర్ల కు కాల్ చేయవల సిందిగా తెలియజేశారు. సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యురాలు డా. సుమయ్య రుషీకా మాట్లాడుతూ,యోగా మరియు ధ్యానం ద్వారా ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనవచ్చని



## చదువుల తల్లి కి మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సాయం



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** కాజులూరు మండలం శీల గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న ముమ్మిడి వెంకట మాధవికు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.మాధవి చిన్ననాటి నుంచి చదువులో అగ్రస్థానంలో ఉత్తీర్ణత సాధిస్తూ వస్తుంది.మాధవి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.ఈ పరిస్థితిని కాజులూరు మండల కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి తక్షణ సాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆశీస్సులు అందించి ప్రోత్సహించారు. భవిష్యత్తులో విద్యకు సంబంధించి ఏ అవసరం వచ్చినా తాను తప్పక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని నిరుపేద విద్యార్థుల కోసం ఆర్థిక సహాయం చేయడమే కాక, నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు జాబ్ మేళా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోలవరం నిర్వీర్యం చేస్తున్న ద్రోహి నరేంద్ర మోడీ

### గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన షర్మిలా

### బిజెపి పాలనలో దేశం వెనుక బడింది : ఏపీసీసీ చీఫ్ వై.ఎస్ షర్మిలారెడ్డి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** 11ఏళ్లుగా బీజేపీ పాలనలో దేశం వెనకబడిందని,రాష్ట్రాన్ని బీజేపీ దారుణంగా మోసం చేసిందని ఏపీసీసీ చీఫ్ వై.ఎస్ షర్మిలారెడ్డి విమర్శించారు. తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం స్థానిక శ్రీ కృష్ణ సాయి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న షర్మిల విలేకరులతో మాట్లాడారు. విభజన హామీలు ఒక్కటి అమలు కాలేదని, రాష్ట్ర విభజన సమస్యలు మోడీకి పట్టడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో యోగా చేసి వెళ్ళిపోయారని,యోగా మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద లేదన్నారు.రాష్ట్ర అవసరాలను పట్టించుకోవడం మానేశారని, పోలవరం నిర్వీర్యం చేస్తున్న ద్రోహి మోడీ అన్నారు.ఎత్తు తగ్గించి రాష్ట్రానికి అన్యాయం చేశారని, 41 మీటర్ల ఎత్తు అంటే అది ప్రాజెక్ట్ కానే కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆశయాలు నెరవేరవని, పోలవరం ప్రాజెక్ట్ ప్రయోజనాలు దెబ్బతీస్తుంటే ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదన్నారు. అన్ని పార్టీలు మోడీకి గులాం గిరి చేస్తున్నాయని, బాబు,పవన్,జగన్ ముగ్గురు మోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. 10 ఏళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదని,విభజన హామీల్లో రాజధాని కేంద్రం నిర్మించి ఇవ్వాల్సి




ఉందని, కానీ రాజధానికి నిధులు కాకుండా అప్పులు ఇస్తున్నారన్నారు.ఇంత అన్యాయం చేస్తుంటే ప్రశ్నించే వాళ్లు ఒక్కరు లేరన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అవ్వాల్సి ఉందని, విభజన హామీలు కాంగ్రెస్ అధికారంలో వస్తేనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం పై దృష్టి పెట్టామని,ఈ నాలుగేళు మనకు అత్యంత కీలకమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని తీసుకుంటున్నా మన్నారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ అవ్వాలని,దానికి ప్రతీ కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, పాలక్



వర్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి కె విశ్వేశ్వర రెడ్డి, ఎ ఐ సి సి జాయింట్ సెక్రటరీ పాలక్ వర్మ,సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్ర రాజు, మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుళ్ళ మార్టిన్ లూథర్, ఎన్ఎస్ఏ నాయకులు అర్షద్, అరిగెల అరుణ్ కుమారి,బాలేపల్లి మురళీధర్, మోతా శారద,పట్నాల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామ్ కుమార్ గురూజీ శిక్షణలో యోగ కార్యక్రమం



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** శ్రీ విజయ గాయత్రి యోగా ధ్యానమండలి ఆధ్వర్యంలో యోగాలో సుదీర్ఘ అనుభవం కల్గిన రామ్ కుమార్ గురూజీ శిక్షలో సంపూర్ణ ఆరోగ్యానికి - సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ధ్యాన-ఆరోగ్య- యోగా శిక్షణా శిభిరములు ఈనెల 29వ తేది ఆదివారం సాయంత్రం 6 గంటలకు బలుసు కళ్యాణ మండపం నందు యోగా అవగాహనా పరిచయ కార్యక్రమం తో పాటు 10 రోజులు ల పాటు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి -7.30 వరకు సాయంత్రం 6 గంటల నుండి 8.30 వరకు ఏదొక సమయంలో హాజరు కాగలరని ఈ శిక్షణ లో శారీరక అనారోగ్యాలు తొలగి, మానసిక ప్రశాంతత మనోధైర్యం,జ్ఞాపకశక్తి, ఏర్పడుతుందని ఈ శిక్షణలో చక్కని రుచిగల అమృతాహారం అందిచబడునని,ఈ శిక్షణను 15 సం నుండి 80 సం వరకు అందరూ పాల్గొనవచ్చునని ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని యోగాచార్యులు శ్రీరామ్ కుమార్ తెలియచేసారు.

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

**దిల్లీ:** ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. “పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు” అని అమిత్ షా వివరించారు.

## ఘనంగా బదిరుల ఆరాధ్య దైవం హెలెన్ కెల్లర్ పుట్టినరోజు వేడుకలు.

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక స్వరాజ్యనగర్ ఐ ఓ సి ఎల్ కాలనీ నందు సంకల్పమ్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలుకు బధిరుల ఆశ్రమ ప్రత్యేక శిక్షణ సంస్థ నందు బదిరుల ఆరాధ్య దైవం హెలెన్ కెల్లర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల ముచ్చయ్య చౌదరి,గోరంట్ల ఝాన్సీ లక్ష్మీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి ఉద్దేశించి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చిన్నారులను ఉద్దేశించి మాట్లాడితు ఈరోజు ప్రభుత్వం వారు దివ్యాంగులకు 3000/ఏ రూపాయలు పెన్షన్ నుండి 6000/ రూపాయలకు పెంచి ఉన్నారని అదేవిధంగా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణకు అవసరమైన అధునాతన ఉపకరణాలన్నీ కూడా అందజేసి వారి శిక్షణకు మా వంతుగా మేము కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు మాకు ఎన్ని పనులు ఉన్నా ఈ సంస్థకు రావడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందని అందుకే ఈ రోజున మా గోరంట్ల జాన్సీలక్ష్మీ ని కూడా తీసుకునే రావడం జరిగిందని తెలియజేశారు భవిష్యత్తులో సంస్థకు ఏ రకమైన సహకారం కావాలన్నా మేము అందిస్తామని ఈ సందర్భంగా



తెలియజేశారు అనంతరం చిన్నారులకు దాతలు ద్వారా ఇచ్చిన పుస్తకాలు యూనిఫాంలో దుప్పటి తుమాలు, నిత్యవసరంగా అవసరమైన వస్తువులు శాసనసభ్యులు వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది అంతరం రొంపిచర్ల ఆంటోని పందూరి అప్పారావు అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మార్ని వాసుదేవరావు పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించడం జరిగింది వాసుదేవరావు పిల్లలకు మధ్యాహ్నం అందరికీ కూడా భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది మట్ట శ్రీను బొప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే బీసీల అభివృద్ధి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అధిక సంఖ్యకులైన బీసీలు రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడే బీసీల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని జాతీయ బీసీ చేతన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రమణ అన్నారు. స్థానిక అల్యూమినియం అసోసియేషన్ హాల్ లో జాతీయ బీసీ చైతన్య సమితి ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి రాజ్యాధికారాన్ని కట్టబెడుతున్న బీసీలు తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవి కాదు కదా కనీసం ఉప ముఖ్యమంత్రి పదవి కూడా లేకపోవడం పాలకుల కుట్రేనని తెలిపారు. బీసీలకు రావలసిన న్యాయమైన డిమాండ్లను బీసీ ప్రజలకు గ్రామస్థాయి నుండి వివరించి బీసీ చైతన్యంతో రాబోయే రోజుల్లో రాజ్యాంగపరంగా, చట్టపరంగా, న్యాయబద్ధం గా బీసీలకు రావలసిన హక్కులు సాధించుకుంటామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి లోడ అప్పారావు మాట్లాడుతూ బీసీ చైతన్య సమితి కమిటీలను విస్తృతంగా బిసి వర్గాల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. సలహాదారులు చింతపల్లి గురు ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో గోదావరి జిల్లాల నుండి మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇస్కాన్ జగన్నాథ రథయాత్రలో రథం లాగిన ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రామాలయం సెంటర్ లో, రామాలయం నుండి బయలు దేరిన ఇస్కాన్ జగన్నాథుని రథయాత్రలో ఇస్కాన్ ఆధ్యాత్మికవేత్త శ్రీ సత్య గోపీ నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్,యూత్ రెడ్ క్రాస్ వాలం టీర్లు 50మంది పాల్గొని, రామాలయం నుండి ఇస్కాన్ టెంపుల్ వరకూ రథం లాగి, జగన్నాథుని రథయాత్రలో తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర బి. జె.పి. అధ్యక్షులు వెంకట్, పాల్గొనడం విశేషం.డాక్టర్ జి. వి.ఎస్. నాగేశ్వరరావు,



రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ప్రేరణతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి, పోలుకొండ సాయి, కె.మహేశ్వరి లు సహకరించారు.తమ వాలంటీర్లు ఆధ్యాత్మిక సేవా దృక్పథం కలిగిన వారనీ,వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ కళాశాలకు ఎన్నో పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారని,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్,ఎస్. కె.ఎన్.రెహమాన్,చంద్రశేఖర్ రామకృష్ణలు వాలంటీర్లను అభినందించారు.ఆదిత్య విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించటం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ డా.సుగుణారెడ్డి లు ఈ సందర్భంగా శుభాకాంక్షలు అందజేశారు.



# మోనం విడుద్దాం.. కొన్ని బలహీనతలను మరుద్దాం

## ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమ నిర్మాణానికై ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు బాసటగా నిలుద్దాం : మేడా శ్రీనివాస్,పిలుపు.



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు – జగన్ లు మోదీ ని ప్రశ్నించలేరు అనేది జగమెరిగిన సత్యం..జగన్ ను కాదని చంద్రబాబు ను చంద్రబాబు ను కాదని జగన్ అనుకునే దారుణమైన ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. ఎందుకంటే వీరి పై వున్న కేసులు కావొచ్చును, ఇతర సొంత ప్రయోజనాలు కావొచ్చును వీరు ఇక రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడే శక్తిని కోల్పోయారు అనే నిజాన్ని ఆంధ్రులు గమనించాలి . ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ దిశగా ఆలోచన చేసే బుద్ధిని ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీలు వారిని వారే భూ స్థాపితం చేసేసుకున్నారు . ఇక వీరి ఇరువురు నాయకత్వ ఆలోచనలకు ఒక్కటే పోలసి అది ఉచిత పథకాలు, అప్పులు తోనే పాలనా ఆలోచనలు చేస్తారు. అంతకు మించి ముందుకు వెళ్ళలేరు. కనీసం మెరుగైన భవిష్యత్ కోసం ఆలోచనలు చేయలేని స్థితి వీరిది . కొత్త తరానికి భవిష్యత్ ను ఇవ్వరు .వారసత్వాన్ని వదులుకోలేరు . అభివృద్ధి అంటే వీరి దృష్టిలో వీరి కాంపౌండ్ దాటకూడదు. ప్రజలు పని వారి గాను, బానిసలు గానే బ్రతకాలి . వీరిని దాటి కొత్త వారు ఎదగరాదు. భారతదేశం మొత్తం ఇలాంటి పాలకులతోనే క్రుంగి కృసించి పోతుంది . నీ బిడ్డ కు, నా బిడ్డ కు మంచి ఉన్నతమైన భవిష్యత్ వద్దా ఆంధ్రుడా ! ఒక్కసారి నీ బిడ్డను చూస్తు ఆలోచించు ఇప్పటి వరకు జరిగిన తప్పు దగా మోసం కనపడితుంది . కులం, మతం, ప్రాంతం అనే రోగ మత్తును వదిలేద్దాం . సంపదను జాతీయం చేద్దాం . పేదరికం లేని జీవితాలను జయిద్దాం. నీ మార్పు , తిరుగుబా టు కోసం భారతమాత ధీనంగా ఎదురు చూస్తుంది. మన తల్లి ఋణం తీర్చుకోవాలి అనిపించటం లేదా ఓ ఆంధ్రుడా ! నిండు వెన్నెలతో అన్ని వర్గాల ప్రజలను సంపన్నులను చేద్దాం . మన తల్లి, సోదరి, సోదరులు అవ్వ, తాత, పసి బిడ్డలకు పూర్తి భద్రత గల సమాజాన్ని అంకితం చేద్దాం . అందుకోసం ఆంధ్రప్రదేశ్ లో నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం ఒక్కటే మార్గం. మన రాష్ట్రంలో వచ్చిన మార్పు తిరుగుబాటు మరో స్వాతంత్ర్య పోరాటానికి నాంది అవుతుంది. మన త్యాగాలు చారిత్రిక మార్గదర్శకులు , ఆదర్శ మూర్తులు గాను చరిత్ర పుటల్లో లిఖించ బడతారు .. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు – జగన్ లకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ, ఉద్యమ సంస్థలు, విద్యారులు, మేధావులు, వ్యాపారాలు , కార్మిక కర్షకులు, శ్రామికులు ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు సిద్ధ పడాలి . నిరుత్సాహన్ని , భయాన్ని , బలహీనత లను ఒకే ఒక్కసారి వదిలేద్దాం. కోల్పోయిన ప్రగతిని సాధి ద్దాం ఆశ్వాదిద్దాం. 50 సంవత్సరాలు నిండిన వారందరు ఆంధ్రప్రదేశ్ ను సంపన్న రాష్ట్రంగా సాధించుకోవటానికి పూర్తి త్యాగాలకు సిద్ధ పడదాం . ఆంధ్రప్రదేశ్ ప్రగతి నేటి పాలకులతో ఎన్నటికీ సాధ్యం కాదు. ఆ స్వప్న సాధన మన తోనే సాధ్యం అని నిరూపిద్దాం .. 25 సంవత్సరాలు నిండిన వారు , పెద్దలు ఈ మహోన్నత రాజకీయ ఉద్యమ నిర్మాణలో భాగస్వాములు కండి . మనుషులుగా పుట్టి నందుకు మానవత్వాన్ని జయించి మరణిద్దాం.. ప్రపంచ దేశాల్లో వున్నటు వంటి ఆంధ్రులు అందరు గుజరాత్ కార్పొరేట్ శక్తుల కబంద హస్తాల్లో నలిగి పోతున్న ఆంధ్ర రాష్ట్రానికి అండగా నిలవండి . ఆంధ్రప్రదేశ్ లో నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ ఉద్యమాన్ని అన్ని విధాల ఆదుకోండి. సహకరించండి .. గతించిన ఆంధ్రుడి పౌరుషాన్ని , వీరోచితాన్ని, ఉద్యమ త్యాగాలను బ్రతికిద్దాం . గుర్తు చేద్దాం . ఆంధ్రుడి తిరుగుబాటు , చైతన్యం మోదీ కి గుజరాత్ కార్పొరేట్స్ కు రుచి చూపిద్దాం..ఆశక్తి గల ఆంధ్రులకు ఆహ్వానిస్తున్నాం అని అన్నారు.

# బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం 3 అంచెల్లో జరుగుతుంది

- 40 శాతం ప్రజలు వైఎస్ఆర్సిపి కి మద్దతు పలికారు
- దద్దరిల్లిన తూర్పు గోదావరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం...
- పోటెత్తిన వైసిపి కార్యకర్తలు, నాయకులు
- వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు జిల్లా పార్టీ సమావేశం నిర్వహించామని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్,శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం రాజమండ్రి రూరల్ కాతేరులోని వెంకటాద్రి ఫంక్షన్ హాల్లో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను వంచనకు గురి చేశారని ఫైర్ అయ్యారు. క్షేత్రస్థాయిలోకి బాబు మోసాలను తీసుకువెళ్లి హామీలు నెరవేర్చువంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఎన్నికల్లో వచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికార పక్షానిదేన్నారు. ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించకపోతే ప్రజల పక్షాన బాధ్యత తీసుకుని పోరాడవలసిన బాధ్యత ప్రతిపక్షానిదని, .వైయస్ జగన్ ఇదే బాధ్యతను తీసుకున్నారన్నారు. ప్రతిపక్షం మాట్లాడితే చాలు ఏదో రకంగా నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని హామీలు సక్రమంగా నిలబెట్టుకోలేక పోతే ప్రజలే కచ్చితంగా వీరిని నిలదీస్తారన్నారు.పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలిసి ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని... త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నామని హామీ పత్రం ఇచ్చారని ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకో లేకపోతున్నారన్నారు సూపర్ సిక్స్ కూడా సక్రమంగా అమలు చేయక పోయినా, ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకున్నట్టు చంద్రబాబు మాట్లాడటం దారుణమని, హామీలు ఎక్కడ నిలబెట్టుకున్నావని జనంలోకి వెళ్లి ప్రశ్నిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి తాటాకు చప్పుళ్ళకు లొంగేది లేదని , ఏడాది కాలం అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారన్నారు... బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జిల్లాస్థాయి,మండల స్థాయి,గ్రామస్థాయిలో 3 అంచెలలో జరుగుతుందని తెలిపారు ఉచిత ఇసుక అన్నారు ఎక్కడ ఇచ్చారు 25,000 ఇచ్చి లారీ ఇసుక కొనుక్కునే దౌర్భాగ్య పరిస్థితికి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింద న్నారు.సంవత్సరకాలంలో ఏమి చేయలేక చేతులెత్తేసారన్నారు...ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం మంత్రి తానేటి వనిత, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి,మాజీ శాసన సభ్యులు జి శ్రీనివాస్ నాయుడు, సత్తి సూర్యనారాయణ రెడ్డి,తలారి వెంకటరావు, కేంద్ర కమిటి సభ్యురా లు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశ రావు,రాష్ట్ర నాయకులు చందన నాగేశ్వర్, గిరజాల బాబు,మేడా గురుదత్, మాజీ ఎమ్మెల్సీ శివరామ కృష్ణ, కార్యకర్తలు, ఎంపీపీలు, సర్పంచ్ లు,అనుబంధ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐసిఏఐ ఎంఎస్ఎంఈ ఇంటర్నేషనల్ డే వేడుక

## - వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సెమినార్



**రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్ :** ఎంఎస్ఎంఈ ఇంటర్నేషనల్ డే మహోత్సవం సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా తరపున రాజమహేంద్రవరం బ్రాంచిలో శుక్రవారం ఐసిఏఐ ఎంఎస్ఎంఈ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోరుకొండ రోడ్డులోని బిజిలి ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగ వేలూరి వారి వీధిలోని తమ సంస్థ కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన సెమినార్ విజయవంతంగా సాగిందని ఐసిఏఐ రాజమహేంద్రవరం బ్రాంచి చైర్మన్ సిఏ కెకె వెంకటేశ్వర్లు, సెక్రెటరీ సిఏ బిసిహెచ్. సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రాజమండ్రికి చెందిన సిఏ.వి.రాహుల్, హైదరాబాద్ కి చెందిన సిఏ.పి.రాఘవ రిసోర్స్ పర్సన్స్ గా విచ్చేసి, ఎం ఎస్ ఎంఈ. కి సంబందించిన పలు విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారు. ఎఫ్ ఎస్ ఎం ఈ స్టేట్ కన్వీనర్ ఎం వేణుగోపాల్ కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి రమణశ్రీ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఏ రమణరెడ్డి, ఇండస్ట్రియల్ ఎడ్వైజర్, డిఐ ఈపిసి మెంబర్ ఎన్ వెంకట్రావు, నాబార్డ్ ఎజిఎం వై.సోమి నాయుడు, స్టేట్ బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచి మేనేజర్, ఏపీఎస్ ఎఫ్ సి. రాజమండ్రి బ్రాంచి మేనేజర్, సిడ్బి రాజమండ్రి బ్రాంచి మేనేజర్, ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్, ఎస్ బ్యాంక్ మేనేజర్ తో పాటు పలు జాతీయ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు. రుణ సదుపాయాలు వంటి విషయాలపై పలు సూచనలు చేసారు. అనుభవజ్ఞులైన చార్టెడ్ అకౌంటెంట్స్ సమక్షంలో జరిగిన సెమినార్ కి వ్యాపారస్తులు, ఔత్సాహక పారిశ్రమకవేత్తలు, నూతనంగా ఇండస్ట్రీస్ పెట్టాలనుకునే వాళ్ళు, ప్రస్తుతం ఇండస్ట్రీస్ ఉన్నవాళ్ళు కూడా హాజరయ్యారు. వ్యాపారస్తులకి, పారిశ్రామిక వేత్తలకు అప్లికేషన్ పెట్టుకునే విధానం,రాయితీలు తెచ్చుకునే విధానం, బ్యాంకుకు అప్లై చేసుకునే విధానం గురించి వివరించారు. సెమినార్ బాగా దోహద పడిందని పలువురు ఆనందం వ్యక్తం చేసారు.

## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు



**ఇంటర్నెట్ డెస్క్:** ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీ కోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందని అన్నారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షల మంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్లు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులోభాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

## దళిత,గిరిజన న్యాయవాదులకు బొజ్జ ఆదర్శం

### - 86వ జయంతి ఘననివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ న్యాయవాది దళిత అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహా మనిషి బొజ్జ తారకం 86వ జయంతి సందర్భంగా ఘన నివాళి స్థానిక దేవిచౌక్ నందు గల రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుండి వచ్చిన వారసత్వము సమాజసేవ అంకితమైన మహనీయుడు బొజ్జ తారకమని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాచర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే స్పందించి ఆ ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడిన మహాయోధుడు బొజ్జా తారకం హైకోర్టులో అనేకమంది పేదల కొరకు ఉచితంగా వాదించి గెలిపించినారు, ఈనాటి దళిత గిరిజన న్యాయవాదులు ఆయనను ఆదర్శంగా తీసుకొనవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు దారా ఏసురత్నం,బోయినపల్లి కరుణాకర్, చాపల చినరాజు, ఉసురుమర్తి రామారావు, న్యాయవాది చిలిపి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి అన్నదానానికి కూరగాయల విరాళం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా వడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో "ఏడు శనివారాల వెంకన్న"గా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సీతానగరం మండలం ప్రజలు తమ సహాయసహకారంతో సమిష్టిగా మూడు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకపల్లి సూరిబాబు, సిపిఐ (ఎం ఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు, కోసూరి త్రిమూర్తులు రాజు, సింగవరం గ్రామ సర్పంచ్ సంగాని చిన పోశయ్య, పోల్నాటి నరసింహమూర్తి, ఎస్. చక్రం,రెడ్డి, వీరాస్వామి హాజరై, స్వయంగా పాల్గొని విశేష సహకారం అందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, భక్తుల సమైక్యతను ప్రతిబింబించేవిగా ఉంటాయని హాజరైన గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. వెంకన్న స్వామికి అంకితమైన ఈ కూరగాయల విరాళం భక్తుల భక్తిశ్రద్ధలకు నిదర్శనంగా నిలిచింది.

# ఎడిటర్ వాయిస్

## 2027 నాటికి పునర్విభజన జరిగేనా?

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన ఒక ముఖ్యమైన వ్యవస్థాపక ప్రక్రియ. ఇది జనాభా ప్రాతిపదికన ప్రజలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు అవసరమవుతుంది. దేశంలోని పార్లమెంటు మరియు శాసనసభ నియోజకవర్గాల భౌగోళిక విభజనను, పరిమాణాన్ని సమయానుకూలంగా పునర్నిర్వచిం చడమే ఈ ప్రక్రియ యొక్క లక్ష్యం. రాజ్యాంగంలోని అధికరణ 82 మరియు 170 ప్రకారం, ఇది సవరణల ద్వారా అమలవుతుంది. చివరిసారిగా 2002లో పునర్విభజన జరిగి, 2008లో అమలులోకి వచ్చింది. కానీ రాజ్యాంగ 84వ సవరణ (2002) ప్రకారం, తదుపరి పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అంటే, 2026 తర్వాత జరగనున్న జనాభా గణన ఆధారంగా కొత్త డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, 2027 నాటికి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో తెలంగాణలో శాసనసభ స్థానాలు 119 నుండి 153కి పెరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై 2014లో వెలువడిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 26వ విభాగంలో స్పష్టంగా ప్రస్తావించ బడింది. అయితే, 2026లోని రాజ్యాంగ పరిమితి పూర్తయ్యే దాకా కేంద్ర ప్రభుత్వం ఈ పెంపును ఆమోదించ లేని స్థితి ఏర్పడింది. ఇక, 2027 పునర్విభజన అనంతరం దీనికి చట్టబద్ధంగా మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణలో 2023 జనాభా అంచనాల ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 4 కోట్ల 35 లక్షలు. ఈలోపు హైదరాబాద్ మెట్రో ప్రాంత జనాభానే దాదాపు 1.1 కోట్లు తో ఉంది. శాసనసభ స్థాయిలో చూస్తే, ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల సగటు జనాభా దాదాపు 3.65 లక్షలు. కానీ కొన్ని పట్టణ నియోజకవర్గాల్లో ఇది 5 లక్షలు దాటిన సందర్భాలున్నాయి, అటు పల్లెలోని నియోజక వర్గాల్లో మాత్రం 2 లక్షలకు లోపే ఉన్న ఉదాహరణలు ఉన్నాయి.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



# షెడ్యూల్ కులాల తెగలపై అన్యాయంగా దాడులు చేస్తే కఠిన చర్యలు

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 27:** షెడ్యూల్ కులాలు తెగల వారిపై అన్యాయంగా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు 2025 లో రెండో త్రైమా సానికి సంబంధించి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగ తాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయా లన్నారు కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటిక ప్పుడు జారీ చేయాలన్నా రు. నిజమైన బాధితుల కు న్యాయం జరిగిన ప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవేరుతుంద న్నారు. ఎస్సి, ఎస్టి వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యా య, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచే యాలని కోరారు.గత సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలను సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి వివరిం చారు ఈ త్రైమాస కాలంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగు ణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాల ను అధికారులు పటిష్టం గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విషయం లో జాప్యం జరగకుండా పటిష్టంగా అమలు చే యాలన్నారు. శాంతియు తమైన సామరస్యమైన పౌరజీవనాన్ని పెంపొందిం చేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారా ల నుండి రక్షణ పొందేం దుకు ఈ చట్టం రూపొం దించబడిందన్నారు







. షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరి ష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ పోలీస్ న్యాయవ్యవస్థ లు కృషి చేయాలన్నారు. అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయా లపై రాజ్యాంగ విలువల ను కాపాడేందుకు కమిటీ సభ్యులు అంకిత భావంతో పనిచేయాల న్నారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటుచేసు కోకుండా సామాజిక రుగ్మతలను అరికట్టాల న్నారు జిల్లావ్యాప్తంగా మొత్తం 66 కేసులు నమోదు కాగా, వీటిలో 47 కేసులు ప్రాథమిక విచారణ దశలో, 20 కేసులుచార్జి సీటుదశలో ఉన్నాయన్నారు బాధితులకు రూ 41 లక్షల 25 వేలు పరిహారాలుగా చెల్లించాల్సిందని ప్రభుత్వం నుండి మంజూరు వచ్చిన వెంటనే అందించడం జరుగుతుందన్నారు పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసుల విచారణ వేగ వంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, పరిహా రాలను అందించాలన్నా రు. దోషులకు తప్పనిసరి గా శిక్ష పడాలని, అలాగే ప్రేరేపిత కేసులతో చట్టం దురుపయోగం కాకుండా చూడాలన్నారు. లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అదే స్ఫూర్తి తో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజన కరమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సమీక్షలతో ఎస్సి, ఎస్టి వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాలన్నారు. ఎస్సి, ఎస్టి కేసుల ఇన్వెస్టిగేషన్ ప్రగతి, విచారణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూఅధికా రులతో చర్చించారు ఎస్సీ ఎస్టీ వర్గాల సంక్షేమ%శీ% జీవనోపాదులు మెరు గుదలకు అంకితభావంతో దామాషా ప్రకారం నిధు లు కేటాయిస్తూ అభ్యున్న తికి కృషి చేయాలని డి ఆర్ డి ఏ ఉన్నతి ద్వారా యూనిట్లు గ్రౌండ్ చేయా లని ఆర్డబ్ల్యూఎస్ ఆరో ప్లాంట్లు నిర్వహణ జేజే యం ద్వారా కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని పంచాయతీరాజ్ ఎస్సీ ఎస్టీ కాలనీలలో అంత ర్గత, రోడ్లు గృహ నిర్మాణ సంస్థ గృహాలు మంజూ రు, ఉపాధి హామీ ద్వారా వేతన జీవులకు పనుల కల్పించాలని జీవనజ్యోతి ద్వారా ఎస్సీ ఎస్టీలకు విద్యుత్ రాయితీలను అందించాలని పరిశ్రమల కేంద్రం ద్వారా రాయితీ లతో యూనిట్లు మం జూరు చేయాలని ఆదేశించారు. లక్షిత వర్గాల సంక్షేమానికై వసతి గృహాలలో గెయిల్ సిఎస్ఆర్ నిధులతో కిచెన్ ఎక్విప్మెంట్ ఏర్పా టు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీకర్, డి అఖిల అడిషనల్ ఎస్పీ ప్రసాద్ డిఎస్పీలు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఆక్రమణలు తొలగించేందుకు ప్రణాళిక రూపొందించాలి

జాయింట్ కలెక్టర్ టి నిషాంతి






**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 27 :** జిల్లాలో పంట కాలువలు వెంబడి ఉన్న ఆక్రమణ లను గుర్తించి తొలగిం పుకు కార్యాచరణ ప్రణా ళికను రూపొందించి సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదే శించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు జలవనల శాఖ ఇంజనీర్లు మూడు రెవెన్యూ డివిజన్ల రెవెన్యూ డివిజన్ అధికా రులతో సమావేశం నిర్వ హించి జిల్లాలో జల వనరుల శాఖ పరిధిలో ఉన్న ఆక్రమణలను గు ర్తించి వాటి తొలగింపుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆమె ఆదేశించారు. ఆక్రమణల మూలంగా ఎదురవుతు న్న ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్డీవోలు జలవనరుల శాఖ ఇంజనీర్ల సమన్వ యంతో ఆక్రమణలు తొలగింపుకు చర్యలు వేగవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి కే మాధవి, పి శ్రీకర్ బి అఖిల జల వనరుల శాఖ ఇంజనీర్లు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## నియోజకవర్గం అధ్యక్షులుగా ఆకుమర్తి రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి డాక్టర్ కేబి సామ్రాట్ మదు మాదిగ కో ఇన్చార్జి డాన్ సూరి మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సవరపు భైరవ మూర్తి సారధ్యంలో అమలాపురం రూరల్ మండలం ఉప్పలగుప్తం మండలం అల్లవరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మరియు మూడు మండలాలు యువసేన అధ్యక్షులు ఏకాభిప్రాయం తో అట్టహాసంగా అమలాపురం నియోజకవర్గం కమిటీ జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ యమ్ ఆర్ పి యస్ నాయకులు రమేష్ పని తీరును అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్ నియోజకవర్గ యమ్ ఎస్ పి అధ్యక్షుడు మంద రామకృష్ణ అమలాపురం రూరల్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చుట్టుగుళ్ళ సత్తిబాబు ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అల్లవరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ రామక్రిష్ణ దండోరా సీనియర్ నాయకులు చుట్టు గుళ్ళ నీలకంఠం నూటుకుర్తి చిన్న ఆకు మర్తి అమ్రుతరావు చేట్ల సత్యనారాయణ నేదునూరి లక్ష్మణ్ నామాడి నాగరాజు తొత్తరమూడి సాయి మంద దుర్గారావు బొమ్మి ఆనందరావు పాల్గొన్నారు

## పంట కాలువను శుభ్రం చేయిస్తున్న వాటర్ డిస్టిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకాశం శ్రీను



**కాట్రేనికోన విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రం పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లు తున్న కుండలేశ్వర స్వామి ఆలయానికి సమీపంలో ఉన్న బొబ్బర్లంక, పల్లంకురు ప్రధాన పంట కాలువలోని చెత్తను శుక్రవారం తొలగించారు. గత కొన్ని రోజులుగా చెత్త నిలవ ఉండడంతో పాటు జంతువుల మృతదేహాలు కూడా ఇక్కడ చిక్కుకుపోవడంతో దుర్వాసన రావడంతో. కుండలేశ్వర స్వామి స్నాన ఘట్టంలో భక్తులు స్నానాలు చేయడానికి ఇబ్బంది పడ్డారు. స్థానికులు కూడా ఈ దుర్వాసనను భరించలేకపోయారు. ఈ విషయం కాట్రేనికోన మండల వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ తెలియగా వెంటనే స్పందించి. ఆయన ఆధ్వర్యంలోశుక్రవారం చెత్తను తొలగించారు. దీంతో గ్రామస్తులతో పాటు భక్తులు కూడా ఆనందం వ్యక్తం చేశారు

## పాదర్శకంగా,సజావుగా బదిలీలు జరిగించండి

### ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించి,బదిలీ పక్రియను కొనసాగించాలి

### రేషనలైజేషన్ ప్రక్రియలో మిగిలిన ఉద్యోగుల విషయంలో స్పష్టత ఇవ్వాలి

### బదిలీల విషయంలో సహకారం అందించాలని ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ ఫ** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలో అన్ని గ్రామాలకు చెందిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పలు విజ్ఞప్తులతో కూడిన వినతి పత్రాన్ని గురువారం ఎంపీడీవో,తహశీల్దార్ లకు వారి కార్యాలయాల్లో అందజేశారు. అనంతరం స్థానిక విలేకరులకు సమాచారం ఇస్తూ, తొలుత స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి,సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ, గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించిన తరువాత మాత్రమే ట్రాన్స్ఫర్ పక్రియను కొనసాగించాలని, ఉద్యోగుల పనితీరు, సీనియారిటీ జాబితాలు విడుదల చేసి, పారదర్శకంగా, సజావుగా బదిలీలు జరిగేలా చూడాలని, సచివాలయ ఉద్యోగుల కొరకు తక్షణమే కమిటీని ఏర్పాటుచేసి, వారికి అందాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్ , పెండింగ్ అరియర్ లను వెంటనే క్లియర్ చేయాలని, రేషనలైజేషన్ ప్రక్రియలో, మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించు కోనుందో స్పష్టత ఇవ్వాలని,ముఖ్యంగా బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో పని చేసుకునేందుకు



వెసులుబాటు కల్పించాలని, అభ్యర్థులెవరూ నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో తమ సహకారం అందించాలని కోరుతూ, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవోలకు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ప్రకటన మేరకు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాయవరం మండలములోని అన్ని సచివాలయాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## గేల్ పైప్‌లైన్ ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే గిడ్డి



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్** జూన్ 27, 2014న కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరం గ్రామంలో జరిగిన గేల్ పైప్‌లైన్ విస్ఫోటనంలో దుర్మరణం చెందిన 22 మంది అమరులకు నేడు ఘన నివాళులు అర్పించారు. నగరం గ్రామంలో మృతుల పేరిట ఏర్పాటు చేసిన స్థూపాన్ని పీ.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ పేలుడు ఘటన తనను ఎంతో కలచివేసిందని, బాధిత కుటుంబాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన 11 హామీల అమలుకు అవసరమైతే తానే ముందుండి పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబ సభ్యులతో పాటు కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ నివాళి సభ ప్రజలకు బాధితుల పట్ల సానుభూతిని చాటి చెప్పింది.

## పి గన్నవరం గ్రేస్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

యువతీ యువకులు సదవకాశం వినియోగించుకోవాలి

పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ



**పీ గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 27** :ఈ నెల 28 వ తేదీ శనివారం స్థానిక గ్రేస్ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడుతుంది ఈ జాబ్ మేళా యందు సుమారుగా 10 కంపెనీలు 400కు పైగా ఉద్యోగాలతో ఉద్యోగమేల నిర్వహించబ డుతుంది కాబట్టి గన్నవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మీ అర్హత తగ్గట్టు ఉద్యోగం సంపాదించుకుని ఒక మంచి భవిష్యత్తు సాధించుకోవాలని స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ఒక ప్రకటలో తెలియచేశారు ఇంటర్వ్యూలు ఉదయం 10 గంటల నుండి జరుగును , 35 సంవ త్సరాల లోపు వయస్సు కలిగిన స్త్రీ పురుష అభ్య ర్థులు మీయొక్క బయోడేటా తో హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరి గినది. ఈ సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు అమలాపురం పట్టణంలో శ్రీ వాసవి కన్యంగా పరమేశ్వరి కళ్యాణ మండపం లో జరుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేయు చున్నారు. కావున జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఏ సి సి జాయింట్ సెక్రటరీ పాలికే వర్మ ఏఐసీసీ ఆహ్వాన కమిటీ మెంబర్ గిడుగు రుద్రరాజు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన జంగా గౌతమ్





టొబాకో చైర్మన్ బి ఆర్ కె నాయుడు కెసిసి రాష్ట్ర అధ్యక్షులు కైపు కృష్ణారెడ్డి రాష్ట్ర కి కిసాన్ సెల్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు తదితరులు విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్టిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిని, ఏలేశ్వర పు రాధాకృష్ణ, ములేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## రైతు బజార్ ను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురంలో సుమారు దశాబ్ద కాలం తర్వాత ఇటీవల రూ.80 లక్షల నిధులు వెచ్చించి 28 షాపులతో రైతు బజార్ నిర్మించి మంత్రి సుభాష్ చేతులమీదుగా ప్రారంభించిన సంగతి తెలిసిందే.అయితే రామచంద్రపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన,తాజా కూరగాయలు అమ్ముకునే విధంగా రైతు బజార్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం మంత్రి ఆకస్మికంగా రైతు బజార్ ను సందర్శించి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. రైతులు అందరిని ఆప్యాయతతో పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.రైతు బజార్ నిర్వహణపై రైతులందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.రైతు బజార్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ చొరవతో దశాబ్ద కాలం తర్వాత రైతు బజార్ ఏర్పాటు కావడంతో అటు ప్రజలు,ఇటు రైతుల్లోను హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



విశ్వం వాయిస్
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శనివారం 28 జూన్ 2025
www.viswamvoice.com




# పీఎం కేర్ ద్వారా చదువు కొనసాగించి నర్సింగ్ పూర్తిచేస్తా

## చిన్నారుల సంక్షేమ కార్యక్రమాలన్నీ మిషన్ వాత్సల్య పరిధిలోకి : ఎంపీ పురంధేశ్వరి ,జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశం లోనే మొట్టమొదటి మిషన్ వాత్సల్య -పీఎం కేర్ చెక్కును తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుమా మణికీ అంద జేస్తున్నట్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలియ జేశారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు కల్యాణ మండపం లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసన పరిషత్ సభ్యులు సోము వీర్రాజు, రాజమండ్రి పట్టణ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతో కలిసి కొవ్వూరు మండలం దొమ్మేరు కు చెందిన సుమ మణికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ … "మానవ సేవే మాధవ సేవ" అనే సూక్తికి ఈ కార్యక్రమమే ఉదాహరణ అని చెప్పారు. దేహం దేవాలయం అయితే, అందు లోని జీవుడే నారాయణుడని స్కాంద పురాణం పేర్కొంటోందని అన్నారు. దేశంలో కోవిడ్ కారణంగా 15 కోట్ల మంది మృతి చెందుతారని, దీనికి కారణం పరిశుభ్రతపై భారతీయులు శ్రద్ధ వహించక పోవడమేనని ఒక అంతర్జాతీయ సంస్థ నివేదిక ఇచ్చినట్లు చెప్పారు.కానీ నరేంద్ర మోది చేపట్టిన స్వచ్ఛభారత్, ఇతర పటిష్ట విధానాల వల్ల కోవిడ్ మరణాలను గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. దేశంలో వ్యాక్సిన్లు తయారీకి కూడా భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని చెప్పారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలను వారి బంధువులు సైతం ఆదరించలేదన్నారు.ఆ సమయంలో ప్రధాని అండగా నిలిచారని, వారి కోసం పీఎం కేర్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రధాని చైర్ పర్సన్ గా, కేంద్ర ఆర్థిక, రక్షణ, హోమ్ శాఖ మంత్రులతో పాటు పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉండే పిఎం కేర్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసిందని చెప్పారు. 10 లక్షల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి లబ్ధిదారుకు 23 సంవత్సరాలు నిండిన తర్వాత అందజేయటం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందులో భాగంగా దేశంలో మొదటి చెక్కును ప్రత్తిపాటి సునియా సుమ మణికి అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె భవిష్యత్తుకు వినియోగిస్తానన్న సుమమణిని, ఆమె భర్తను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పి ఎం కేర్ పథకం చాలా గొప్ప పథకం అని, ఈ పథకం ప్రవేశ పెట్టిన సందర్భంలో ఆనాడు తెలియకపోవచ్చని, కానీ నేడు అది లబ్ధిదారులకు ఎంతగా ఉపయోగ పడుతుందో అన్న విషయం నేడు అర్థమవుతోందని చెప్పారు. ఇది ప్రధాని దూర దృష్టికి సంకేతమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోది ఆలోచన వలన సుమ మణి వంటి ఎందరో వ్యక్తులకి న్యాయం జరిగినట్లు చెప్పారు. కోవిడ్ క్లిష్ట సమయంలో కూడా ఏఎన్ఎంలు సేవలందించారని ప్రశంసించారు. గత ప్రభుత్వం కోవిడ్ మరణాలపై సరైన లెక్కలు చెప్పలేదని విమర్శిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడు తూ పిఎం కేర్ ద్వారా దేశంలోనే మొదటి చెక్కును అందజేయటం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఇంగ్లాండ్ ను అధిగమించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కోవిడ్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంతో పాటు ప్రజల బాధ్యతతో వ్యవహరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం 3500 ల అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేసిందని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం అమలు చేస్తోందని చెప్పారు. పార్లమెంట్ ఆమోదించిన మహిళా బిల్లులలో రానున్న రోజుల్లో చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగనుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన సుమారాణికి నెల నెల 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు. గతంలో వివిధ విభాగాల కింద ఉన్న స్వగృహ హోమ్స్, శిశు గృహాలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు, జువెనైల్ జస్టిస్ వంటి కార్యక్రమాలన్నింటినీ మిషన్ వాత్సల్య కిందకు తెచ్చినట్లు చెప్పారు. తద్వారా చిన్నారుల సంక్షేమం మరింత మెరుగ్గా చేపట్టే అవకాశం కలిగిందన్నారు. తనకు అందుతున్న ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె సంక్షేమానికి వినియోగిస్తానన్న సుమారాణిని అభినందించారు. లబ్ధిదారు సుమా రాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని లోటును ప్రభుత్వం తీర్చిందని చెప్పారు. ఏడవ తరగతిలోనే తండ్రిని కోల్పోయానని, కరోనా రెండవ విడతలో (సెకండ్ వేవ్) లో తల్లిని కోల్పోయినట్లు చెప్పారు. తనను చూసేవారు ఉన్నా, చదివించే వారు లేరని పేర్కొన్నారు. కానీ పీఎం కేర్ ద్వారా తాను చదువు కొనసాగించి నర్సింగ్ పూర్తి చేయగలిగానని చెప్పారు. కార్యక్రమం చివరిలో ఒకటవ తరగతిలో చేరబోతున్న చిన్నారులకు "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సిహెచ్. శ్రీలక్ష్మి, అర్బన్ సిడిపిఓ నరసమ్మ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్న వారికి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫారసు మేరకు మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కును జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన యనమదల వినాయక కృష్ణకు 30,000/రూ,చెక్కును, ముగ్గళ్ళ గ్రామానికి చెందిన రేలంగి మంగతయారు కు 18000/రూ చెక్కును, నిడదవోలు సుబ్బారావుకు 60,600/ రూపాయల చెక్కును బొబ్బిలిలంక గ్రామానికి చెందిన ఏలేటి సాంబశివరావుకు 15000/బి రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం బొబ్బిలంకలోని కొండమీద మధు భార్య భవాని ఇటీవల అనారోగ్యం కారణంగా వైద్యం పొందుతున్నారని తెలుసుకొని జనసేన పార్టీ నాసిన నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి స్వగృహానికి చేరుకొని వారిని పలకరించారు. భవాని త్వరలోనే కోరుకుంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

# పూలే అంబేద్కర్ జీవితాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి

## ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

## పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలును త్వరితగతిన పూర్తి చేస్తాం : సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలోని కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన పూలే అంబేద్కర్ జీవితాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు. వారిరువురి పేరున నిర్మించిన భవనంలో అదనపు సదుపాయాలు కల్పించేందుకు తన ఎంపీ ల్యాడ్స్ మంజూరు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ భవనం పూర్తి చేసి అన్ని సదుపాయాలు కల్పించేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రూ.4.23 కోట్ల నిధులతో గోదావరి గట్టున నిర్మించిన పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం, ఇతర సదుపాయాలకు శంకుస్థాపన కార్యక్రమాలను ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులు శుక్రవారం చేసిన సందర్భంగా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల వల్ల గోదావరి గట్టున ఉన్న ప్రముఖుల విగ్రహాలు పూర్తిగా తొలగించకుండా వాటిని పునః ప్రతిష్ఠ చేస్తారని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టు వల్ల గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. బ్రిడ్జిలంకలో రిసార్టులు ఏర్పాటు చేయడంవల్ల పర్యాటకులు ఈ ప్రాంతంలో రెండుమూడు రోజులు ఉంటారని, దాంతో రాజమండ్రి ఆర్థికంగానూ అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎంపీ పురంధేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. గోదావరి గట్టున పూలే అంబేద్కర్ కమ్యూనిటీహాలుకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకరిస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో ఎక్కువగా నివసించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను గత వైసీపీ ప్రభుత్వం సచివాలయాలుగా మార్చడంతో ప్రజలు శుభకార్యాలు ఇతర ఫంక్షన్లకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి ఇతర కల్యాణ మండపాలను బుక్ చేసుకోవలసి వచ్చేదని ఆయన అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ కమ్యూనిటీ హాళ్లు పునరుద్ధరించి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిలో భాగంగా గోదావరి గట్టున పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని తాను కోరిన వెంటనే ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మొదటి విడత ఎంపీ నిధులను రూ. 80 లక్షలు కేటాయించడానికి అంగీకరించారని, మరిన్ని నిధులు కూడా మంజూరు చేయనున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. దీనితో పాటు ఈ భవనంలో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. బామ్ సెఫ్ నాయకుల సలహాలు సూచనలు తీసుకుని ఈ పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృషి చేస్తున్నారని, ఎంపీ పురంధేశ్వరి రూ. 80 లక్షలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టు తో రాజమండ్రి నగరం రూపురేఖలు మారే అవకాశం కూటమి ప్రభుత్వంలో కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# కోరుకొండ మండలం ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

**- భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం-కట్టా.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు సన్నపు వెంకట్, శ్రీరామచంద్ర మూర్తి,సాధు తెలిపారు. శుక్రవారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ లో రాజమహేంద్రవరం, కోరుకొండ,గోకవరం, సీతానగరం,రాజానగరం మండలాల నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం యూనియన్ నాయకులు నూతన కమిటీ అధ్యక్షులు కట్టా సూరిబాబు, ఉపాధ్యక్షులు బచ్చు కనకరాజు, సెక్రటరీ ఆకుమూరి స్వాతి, జాయింట్ సెక్రెటరీ చింతాటి విశ్వేశ్వరరావు, కోశాధికారి నల్లల ధర్మాజీ, రమణ,వీర్రాజు, చిన్ని, నాని, జాన్, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పాత కమిటీ అధ్యక్షులు వెంకట్, శ్రీరామ్ మూర్తి, సతీష్, రమణల సేవలను కొనియాడుతూ పూలమాలవేసి శాలువాతో సిరి శ్రీను, ప్రభాకర్, రావు అండ్ రావు, బాబి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటీ అభినందనలు తెలియజేస్తూ, సంఘ సభ్యులతో మమేకమై సంఘఅభివృద్ధికి తోడ్పడాలన్నారు. గత కమిటీ నూతన భవన నిర్మాణానికి విశేషంగా కృషి చేసిందని, దానిని పూర్తి చేయవలసిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు,నూతన కమిటీసభ్యులు సుదీర్ఘ ప్రాంతాల నుంచి విచ్చేసిన నాయకులకు, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అందరి సహకారంతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని కట్టా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ జిల్లా నాయకులు రంగంపేట శ్రీనివాస్, కేతా శ్రీను, మయూరి శివ, నాగు, శాంతిబాబు, కొండలు, సతీష్,శేఖర్, కర్రీ వెంకట్, కంచుమర్తి దుర్గారావు, వడ్డాణపు మురళి,కర్రీ పెంటాజి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1న గ్రామసభలు నిర్వహించాలి




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 234 నివాస ప్రాంతాలకు చెందిన 38,957 మంది,ఏలూరు జిల్లాలో 137 నివాస ప్రాంతాలకు చెందిన 19,911 మంది ఎస్సీ కులస్థులు పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులవుతున్నారని, ఈ సంఖ్య ఇప్పుడు 60వేలకు పైగా పెరిగిందని, వీరికి తగిన ఉపాధి అవకాశాలకు కల్పించేందుకు ప్రభుత్వం దగ్గర తగిన కార్యాచరణ లేదని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యానారాయణ అన్నారు. శుక్రవారం బొజ్జా తారకం 86వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్ని వేల మంది నిర్వాసితులున్న ప్పటికీ, జాతీయ ఎస్సీ కమిషన్ ఒక్కసారి కూడా ఈ ప్రాంతంలో పర్యటించలేదని,ఇప్పటికైనా జాతీయ ఎస్సీ కమిషన్ పోలవరం ముంపు ప్రాంతాలలో పర్యటించి, ఎస్సీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూలై 1న గ్రామ సభలు నిర్వహించాలని, పోలవరం ముంపు గ్రామాలలో గ్రామ సభలు జరిపి విఎస్ ఎస్ భూములకు పరిహారం నిర్ధారించాలని ఆయన డిమాండ్ చేశారు. 2013లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాం ప్రకారం జూలై 1వ తేదీన అధికారులు గ్రామ సభలు నిర్వహించవలసి ఉందని, సమయం దగ్గర పడుతున్న ప్పటికీ ఈ మేరకు గ్రామస్థులకు సంబందిత అధికారుల నుంచి సమాచారం లేదన్నారు. ఈ క్రమంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో జోక్యం చేసుకుని జూలై 1వ తేదీన గ్రామ సభలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. హక్కుల దిక్సూచి హైకోర్టు సీనియర్ న్యాయవాది బొజ్జా తారకం 2006లో పోలవరం ముంపు ప్రాంతాలలో పర్యటించి నిర్వాసితులను చైతన్యవంతులను చేశారని, ఈ క్రమంలో జూన్ 27న పీడిత ప్రజల హక్కుల సాధన దినంగా పాటిద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఆదివాసి మహాసభ అధ్యక్షుడు మిడియం వెంకట స్వామి మాట్లాడుతూ, కొత్త భూసేకరణ చట్టంలోని సెక్షన్ 42(3) ప్రకారం కమ్యూనిటీ భూములైన విఎస్ ఎస్ లకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అలాగే, నేషనల్ పార్కు పేరుతో తీసుకుంటున్న గిరిజనుల విఎస్ ఎస్ భూములకు పరిహారం చెల్లించాలని, 500 మందికి పై బడిన ఓటర్లున్న ఆదివాసీ గూడేలను ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలని, ఈ మేరకు ఆర్ అండ్ ఆర్ కాలనీలనున ప్రత్యేక పంచాయతీ లుగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు చర్చించేందుకు జూలై 1న గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జంగా సంతోషకుమారి, టి. సాయిపుష్ప, ముచ్చిక భాస్కర్ కృష్ణం రాజు దొర, సోమాల దుర్గాప్రసాద్, చెదల వెంకట లక్ష్మి, హనుమంతుల మంగాయమ్మ, సజ్జా రామస్వామి, అంకమ్మ, మద్దిపాటి సతీష్ , పలివెల పోశమ్మ, జక్కల పాండవులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాల రేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్ఎఫ్పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యల వల్ల దాదాపు వందల మిలియన్ల మంది ప్రజలు తాము కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది.

# వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**వరదల సమీక్ష సమావేశంలో**
**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** రానున్న వరదల దృశ్య వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో ఎక్కడిక క్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ భవిత, ఏపీవో జనరల్ పి. జగన్నాథం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే మండలాల వారీగా అధికారులను, సిబ్బందిని నియమించడం ఆయన అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐటీడీఏ, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది, ఎన్ని గ్రామాలు ముంపునకు గురైంది, ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది, ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది, ఎన్ని పశువులను వరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది, ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లాంచీలు ఏర్పాటు చేసింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లైఫ్ జాకెట్లు ఉపయోగించింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది, ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన అన్నారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వారా వరద సహాయక కార్యక్రమాలపై ఒక భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసే విధంగా వరదలకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు, మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని అన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో పనిచేయాలని ఆయన అన్నారు. 24%ఇ%7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డి ఎల్ పి ఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏ ఎం ఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వారిని దుశ్శాలువ సన్మానించిన మండల తెలుగుదేశం నాయకులు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని, మండల తెలుగుదేశం నాయకులు, అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కావడానికి అయినా జిల్లా కలెక్టర్ వారిని దుశ్శాలువ తో సన్మానించినారు.నాలుగు మండలాల లో అలాగే గతంలో 2024 లో వచ్చిన వరదలకు,ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్లను కూనవరం, వి ఆర్ పురం మండలాలకు పంపించడం జరిగింది. వరదలకు ప్రభుత్వం తరపున వచ్చిన వరద నష్టపరిహారాన్ని ప్రతి ఒక్కరికి అందించి అలాగే నిత్యవసర వస్తువులను సక్రమంగా అందించినందుకు గాను అలాగే మనం రాష్ట్రంలో మొన్న విశాఖలో జరిగిన యోగా కార్యక్రమంలో, మన జిల్లా గిరిజన బాలబాలికలతో యోగాలో పాల్పంచుకొని, జిల్లాస్థాయితో కాకుండా రాష్ట్రస్థాయి కాకుండా, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన మన జిల్లా కలెక్టర్ వారిని,కూనవరం మండలం తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అందరూ వారికి దుశ్శాలువ తో సన్మానించడం జరిగింది. ఇలాంటి కలెక్టర్ మనకు దొరకటం చాలా సంతోషకరమని కొంతమంది నాయకులు వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకుపార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు, అభిచర్ల సర్పంచి కారం రాణి, సీనియర్ నాయకులు చేలికానీ ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సోడే మధుసూదన్ రావు విఆర్ పురం జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, పారి సోమయ్య తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి





- డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి
- ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు
- మాదకద్రవ్యాల అనర్ధాలపై అవగాహన ర్యాలీ

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని , డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ఎటపాక పోలీసుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అధికారులు , వైటిసి విద్యార్థులతో కలిసి ఎటపాక పోలీస్ స్టేషన్ నుండి భద్రాచలం - చర్ల వెళ్లే ప్రధాన రహదారి మీదుగా అవగాహన ర్యాలీ నిర్వహించి ఎటపాక సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం అధికారులు , విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కారం సుబ్బారావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. మాదకద్రవ్యాలు సేవించటం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగించాలన్నారు. అనంతరం ఎస్సై జి.అప్పలరాజు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్ ను తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు , వినియోగం వంటివి గుర్తిస్తే 14500 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ , ఆరోగ్య శాఖ సిబ్బంది , వైటిసి విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాస ప్రారంభ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని, కూనవరం గ్రామంలో కొలువై ఉన్న విజయ దుర్గ మాత ఆలయంలో ఆషాడ మాస ప్రారంభ సందర్భంగా తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపబడినవి. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు గురు భవాని శాఖ వెంకట్రావు మాట్లాడుతూ, ఈ మాసం మొత్తం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరపడతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలియపరిచారు. ఈ పూజా కార్యక్రమాల్లో మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరదల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## వరదల సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** రానున్న వరదల దృశ్య వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ భవిత, ఏపీవో జనరల్ పి. జగన్నాథం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే మండలాల వారీగా అధికారులను, సిబ్బందిని నియమించడం ఆయన అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐటీడీఏ, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది, ఎన్ని గ్రామాలు ముంపునకు గురైంది, ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది, ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది, ఎన్ని పశువులను వరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది, ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లాంచీలు ఏర్పాటు చేసింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లైఫ్ జాకెట్లు ఉపయోగించింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది, ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన అన్నారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వారా వరద సహాయక కార్యక్రమాలపై ఒక భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసే విధంగా వరదలకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు, మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని అన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో పనిచేయాలని ఆయన అన్నారు. 24%ఇ%7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డి ఎల్ పి ఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏ ఎం ఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com